# కీర్తన 139

• ప్రధానగాయకునికి. దావీదు కీర్తన.

యెహోవా, నీవు నన్ను పరిశోధించి తెలిసికొని యున్నావు
2 నేను కూర్చుండుట నేను లేచుట నీకు తెలియును. నాకు తలంపు పుట్టకమునుపే నీవు నా మనస్సు
గ్రహించుచున్నావు
3 నా నడకను నా పడకను నీవు పరిశీలన చేసియున్నావు, నా చర్యలన్నిటిని నీవు బాగుగా
తెలిసికొనియున్నావు
4 యెహోవా, మాట నా నాలుకకు రాకమునుపే అది నీకు పూర్తిగా తెలిసియున్నది
5 వెనుకను ముందును నీవు నన్ను ఆవరించియున్నావు నీ చేయి నామీద ఉంచియున్నావు
6 ఇట్టి తెలివి నాకు మించినది అది అగోచరము అది నాకందదు
7 నీ ఆత్మయొద్దనుండి నేనెక్కడికి పోవుదును? నీ సన్నిధినుండి నేనెక్కడికి పారిపోవుదును?
8 నేను ఆకాశమునకెక్కినను నీవు అక్కడను ఉన్నావు నేను పాతాళమందు పండుకొనినను నీవు అక్కడను
ఉన్నావు
9 నేను వేకువ రెక్కలు పట్టుకొని సముద్ర దిగంతములలో నివసించినను
10 అక్కడను నీ చేయి నన్ను నడిపించును, నీ కుడిచేయి నన్ను పట్టుకొనును
11 –అంధకారము నన్ను మరుగుచేయును, నాకు కలుగు వెలుగు రాత్రివలె ఉండును అని నేననుకొనిన
యెడల
12 చీకటియైనను నీకు చీకటి కాకపోవును. రాత్రి పగటివలె నీకు వెలుగుగా ఉండును
చీకటియు వెలుగును నీకు ఏకరీతిగా ఉన్నవి
13 నా అంతరింద్రియములను నీవే కలుగజేసితివి నా తల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవే
14 నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి
అందునుబట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీ కార్యములు ఆశ్చర్యకరములు
ఆ సంగతి నాకు బాగుగా తెలిసియున్నది
15 నేను రహస్యమందు పుట్టినవాడు భూమియొక్క అగాధస్థలములలో విచిత్రముగా నిర్మింపబడినవాడు
నాకు కలిగిన యెముకలును నీకు మరుగైయుండలేదు
16 నేను పిండమునై యుండగా నీ కన్నులు నన్ను చూచెను. నియమింపబడిన దినములలో ఒకటైన
కాకమునుపే నా దినములన్నియు నీ గ్రంథములో లిఖితము లాయెను
17 దేవా, నీ తలంపులు నాకెంత ప్రియమైనవి వాటి మొత్తమెంత గొప్పది
18 వాటిని లెక్కించెద ననుకొంటినా అవి యిసుక కంటెను లెక్కకు ఎక్కువైయున్నవి
నేను మేల్కొంటినా యింకను నీయొద్దనేయుందును
19 దేవా, నీవు భక్తిహీనులను నిశ్చయముగా సంహరించెదవు, నరహంతకులారా, నాయొద్దనుండి
తొలగిపోవుడి

20 వారు దురాలోచనతో  నిన్నుగూర్చి పలుకుదురు మోసపుచ్చుటకై నీ నామమునుబట్టి ప్రమాణము
చేయుదురు
21 యెహోవా, నిన్ను ద్వేషించువారిని నేనును ద్వేషించుచున్నాను గదా? నీ మీద లేచువారిని నేను
అసహ్యించుకొనుచున్నాను గదా?
22 వారియందు నాకు పూర్ణద్వేషము కలదు వారిని నాకు శత్రువులనుగా భావించుకొనుచున్నాను
23 దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము నన్ను పరీక్షించి నా ఆలోచనలను
తెలిసికొనుము
24 నీకాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము నిత్యమార్గమున నన్ను నడిపింపుము

# Psalm 139

1 O lord, thou hast searched me, and known me.

2 Thou knowest my downsitting and mine uprising, thou understandest my thought afar off.

3 Thou compassest my path and my lying down, and art acquainted with all my ways.

4 For there is not a word in my tongue, but, lo, O LORD, thou knowest it altogether.

5 Thou hast beset me behind and before, and laid thine hand upon me.

6 Such knowledge is too wonderful for me; it is high, I cannot attain unto it.

7 Whither shall I go from thy spirit? or whither shall I flee from thy presence?

8 If I ascend up into heaven, thou art there: if I make my bed in hell, behold, thou art there.

9 If I take the wings of the morning, and dwell in the uttermost parts of the sea;

10 Even there shall thy hand lead me, and thy right hand shall hold me.

11 If I say, Surely the darkness shall cover me; even the night shall be light about me.

12 Yea, the darkness hideth not from thee; but the night shineth as the day: the darkness and the light are both alike to thee.

13For thou hast possessed my reins: thou hast covered me in my mother’s womb.

14I will praise thee; for I am fearfully and wonderfully made: marvellous are thy works;
and that my soul knoweth right well.

15My substance was not hid from thee, when I was made in secret, and curiously
wrought in the lowest parts of the earth.

16Thine eyes did see my substance, yet being unperfect; and in thy book all my
members were written, which in continuance were fashioned, when as yet there was
none of them.

17How precious also are thy thoughts unto me, O God! how great is the sum of them!

18If I should count them, they are more in number than the sand: when I awake, I am
still with thee.

19Surely thou wilt slay the wicked, O God: depart from me therefore, ye bloody men.

20For they speak against thee wickedly, and thine enemies take thy name in vain.

21Do not I hate them, O LORD, that hate thee? and am not I grieved with those that rise
up against thee?

22I hate them with perfect hatred: I count them mine enemies.

23Search me, O God, and know my heart: try me, and know my thoughts:

24And see if there be any wicked way in me, and lead me in the way everlasting